

100 రోజుల ఉపాధి హామీ పథకం



# అటవీ హక్కుల (ROFR) పట్టాదారులకు 'మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం' క్రింద సంవత్సరానికి 150 రోజుల పని దినాలు పొందే అవకాశం.

**ఆదివాసీ మిత్రులారా!**

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (100 పని/చెరువు పని/ప్రభుత్వ పని)లో నమోదు చేసుకున్న గ్రామీణ కుటుంబాలకు సాలీనా 100 రోజుల పని పొందే అవకాశం ఉందన్న విషయం మనకందరికీ తెలుసు. రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది ఆదివాసీ కుటుంబాలు ఈ పథకం ద్వారా సంక్రమించిన పనిహక్కును ఉపయోగించుకొని లబ్ధి పొందుతున్నారు. వేసవిలో వేరే ఇతర ఉపాధి అవకాశాలు లేని సమయంలో **'ఉపాధి హామీ'** ఆదివాసీలకు జీవనాడిగా ఉపయోగపడుతుంది. అంతేకాక వేలాది ఆదివాసీ కుటుంబాలు కాఫీ తోటల పెంపకం, పళ్ళతోట పెంపకం, కందకాల తవ్వకం, మట్టికట్టలు కట్టుకోవడంలాంటి పనుల ద్వారా లబ్ధి పొందుతున్నారు.

అయితే కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన **'మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం'** మాస్టర్ సర్కులర్ సెక్షన్ 4.2.2. ప్రకారం అటవీ హక్కుల చట్టం 2006 ప్రకారం పట్టాలు పొందిన ఆదివాసీ కుటుంబాలకు 150 రోజులు పొందే అవకాశం వుంది.

అంటే చట్టం నిర్దేశించిన 100 రోజుల పని దినాలకు అదనంగా 50 రోజులు అంటే మొత్తం 150 రోజుల పని కల్పిస్తున్నట్లు గ్రామీణ అభివృద్ధి మంత్రిత్వ శాఖ ప్రకటించింది.

కనుక 150 రోజుల పని నియమం ఉపయోగించుకోవడానికి అటవీ హక్కుల చట్టం క్రింద పట్టాలు కలిగిన ఆదివాసీ కుటుంబాలు మీ ఫీల్డ్ అసిస్టెంట్ / V.R.P.కి దిగువ పేర్కొన్న డ్యాక్యుమెంట్లు ఇచ్చి **' గ్రామీణ ఉపాధి హామీ పథకం '** కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ ద్వారా నమోదు చేసుకోవచ్చు.

**జతపరచాల్సిన పత్రాలు :**

1. జాబ్‌కార్డు ఫోటో కాపీ
2. ఆధార్‌కార్డు ఫోటో కాపీ
3. ROFR పట్టా కాపీ

ప్రభుత్వ ఆదివాసీ సంక్షేమ పథకాల గురించి వివరాలకు '**S.R. శంకరన్ ఆదివాసీ సహాయకేంద్రం**'ని సందర్శించగలరు.

**పనిచేయు వేళలు :**
ఉదయం గం॥ 10-30 నుండి గం॥ 03-00 వరకు
**శుక్రవారం, ఆదివారం శెలవు.**

ఇట్లు
**ఎస్.ఆర్. శంకరన్ ఆదివాసీ సహాయ కేంద్రం**
తహశీల్దార్ కార్యాలయం రోడ్, **జి.మాడుగుల.**

**పాంగి కృష్ణ - 8688794801, వంతల భాస్కర్ : 6300567995**

(P.T.O.)

# మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం (MG NREGA) లో ROFR పట్టాదారులకు 150 రోజుల పని కొరకు ధరఖాస్తు విన్నపం

టు
**మండల పరిషత్ అధికారి** (MPDO / APO), (మహాత్మ గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం)
మండల కార్యాలయం

మండలం :

జిల్లా :

**విషయం : అటవీ హక్కుల చట్టం రైతులకు, ఉపాధి హామీ పథకం క్రింద అదనపు 50 రోజులు కల్పించాలని వినతి.**

**గౌరవనీయులైన APO / MPDO గారికి,**

రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఉపాధి హామీ పథకం మాస్టర్ సర్క్యులర్ 2020-21 సెక్షన్ 4.2.2 ప్రకారం **" అటవీ ప్రాంతంలో అటవీ హక్కుల చట్టం 2006** (ROFR)" కింద భూహక్కులు మినహా ఎటువంటి ఆస్తులు లేని గిరిజన కుటుంబాలకు అదనంగా 50 రోజులు (ఉద్దేశించిన 100 రోజులకు మించి) కల్పించాలని మంత్రిత్వశాఖ నిర్ధేశిస్తుంది". ఈ సెక్షన్ అనుసరించి క్రింది పేర్కొన్న ROFR రైతు కుటుంబాలకు గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద లభించే 100 రోజులకు అదనంగా జాబ్‌కార్డుకు 50 రోజులు పని కల్పించాలని కోరుతున్నాము.

| సీ. నెం. | రైతు పేరు | జాబ్ కార్డు సంఖ్య | SSS గ్రూప్ పేరు | భూమి విస్తీర్ణం | ఆధార్ నెంబర్ | రైతు సంతకం |
|---|---|---|---|---|---|---|
| 1 | | | | | | |
| 2 | | | | | | |
| 3 | | | | | | |
| 4 | | | | | | |
| 5 | | | | | | |
| 6 | | | | | | |
| 7 | | | | | | |
| 8 | | | | | | |
| 9 | | | | | | |
| 10 | | | | | | |
| 11 | | | | | | |
| 12 | | | | | | |
| 13 | | | | | | |
| 14 | | | | | | |
| 15 | | | | | | |